# ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 4 | సంచిక: 66 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శుక్రవారం 19 జూన్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




### మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

**వేగంగా రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం**

**కొత్త స్మశాన వాటికల స్థల సేకరణపై కలెక్టర్లకు ఉత్తర్వులు**

**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్,జూన్ 18 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలోని మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందుకోసం బడ్జె ట్‌లో భారీగా నిధులను కేటాయించామని, వాటికి సంబంధించిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మైనార్టీల సంక్షేమం, వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ఉర్దూ సంస్కృతిని ప్రతిబింబించేలా పెద్ద ఎత్తున 'ముషాయిరా' (కవి సమ్మేళనాలు) నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వాహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను అన్ని రకాల ఆధునిక హంగులు, వసతులతో నిర్మిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని,

..మిగతా 2లో

### ఫ్యూచరే లేనోళ్లు ఫ్యూచర్ సిటీని

# రద్దు చేస్తాననడం హాస్యాస్పదం

## మూసీ మురికి కన్నా కల్వకుంట్లోళ్ల కడుపుల్లోనే విషం ఎక్కువ

**ఎవరు అడ్డుపడ్డా మూసీ ప్రక్షాళన కొనసాగుతుంది**

**గుర్రంగూడ ఎకో పార్క్ కబ్జాకు యత్నం.. వనస్థలిపురంలో దేవుడి భూముల కబ్జా**

**చెరువు కుంటల్లో కబ్జాదారుల భరతం పడుతున్న హైడ్రా**

**గుర్రంగూడ ఎకో పార్క్‌లో మొక్కను నాటి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి జూన్ 18 (ప్రభాత ఉదయం)**

ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాలతో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రాను ఒక భూతంలా కొందరు చూపెడుతున్నారని ధ్వజమెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జాదారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఆరోపించారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరితనిధి ద్వారా నాగలింగం మొక్కను

..మిగతా 2లో





# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

**రోడ్డు ప్రమాదాల్లో 8 మంది మృతి**

**హైదరాబాద్ జూన్ 18 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలోని రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతి చెందారు. హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిపై మినీ ట్రక్కును లారీ ఢ కొట్టిన ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఎస్సై బండి శ్రవణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం దేవరుపల మండలంలో కిరాణా దుకాణం నిర్వహించే జాట్ రోహిత్, యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపల్లికి చెందిన మధు టాటా ఏస్ మినీ ట్రక్కులో హైదరాబాద్ నుంచి కిరాణా సామగ్రి తీసుకొస్తుండగా తెల్లవారుజామున జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట్ల సమీపంలోకి రాగానే ట్రక్కు టైరు పంక్చర్ అయింది. అదే దారిలో వెళ్తున్న లారీని ఆపి జాకీ తీసుకున్నారు. లారీ క్లీనర్ రాజేందర్, ట్రక్కు డైవర్ మధు, కిరాణా దుకాణ యజమాని రోహిత్ పంక్చర్ అయిన టైరును మారుస్తున్న క్రమంలో వెనుక నుంచి మరో లారీ వేగంగా వచ్చి ఢ కొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు జనగామ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ పరిధిలోని తుర్కపల్లి-మురహరిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అతి వేగంతో ఎదురుగా వస్తున్న లారీని ఢకట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని

..మిగతా 2లో

# రాయదుర్గం భూముల వేలంపై స్టే

**ఐదు ఎకరాలు తమవేనంటూ ఎస్‌బిఐ పిటిషన్**

**హైదరాబాద్ జూన్ 18 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ రాయదుర్గం భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. మూడు వారాల పాటు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రతివాదులను న్యాయస్థానం ఆదేశించింది. రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లోని భూమికి ఇటీవల వేలం నిర్వహించారు. ఈ స్థలాన్ని

..మిగతా 2లో



# ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే




**పౌరసత్వం, నివాస ధృవీకరణ తదితరాలకు వాడరాదు**

**పిటిషన్‌పై సుప్రీం విచారణ**

**న్యూఢిల్లీ, జూన్ 18(ప్రభాత ఉదయం)**

ఆధార్ కార్డు వినియోగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది ఆధార్ కార్డులను పౌరసత్వం, నివాసం, అడ్రస్ ధృవీకరణకు ప్రూఫ్ గా వాడుతున్నారని, ఇది కేవలం ఐడెంటిటీ వెరిఫికేషన్ కు మాత్రమే పరిమితం చేయాలని దాఖలైన పిటిషన్ ను విచారణకు చేపట్టిన సుప్రీంకోర్టు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

..మిగతా 2లో

# డార్క్ వెబ్‌గా టెలిగ్రామ్ యాప్

**నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్**

**ఢిల్లీ హైకోర్టుకు కేంద్రం నివేదిక**

**న్యూఢిల్లీ జూన్18 (ప్రభాత ఉదయం)**

మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ టెలిగ్రామ్‌పై కేంద్రం సంచలన ఆరోపణలు చేసింది. ఈ యాప్‌ను 'కొత్త డార్క్ వెబ్'గా పేర్కొన్న కేంద్రం ఇది నేరగాళ్లకు అడ్డగా మారిందని ఆరోపించింది. సైబర్ నేరగాళ్లు, అతివాదులు, డ్రగ్ ముఠా సభ్యులు చట్టం నుంచి తప్పించుకునేందుకు ఈ యాప్ ను

..మిగతా 2లో



# రిజిస్ట్రేషన్ సర్వర్ నిర్వహణ పనులు

**26 నుంచి 28 వరకు రిజిస్ట్రేషన్ సేవలకు విరామం**

**జూన్ 29 నుంచి యథావిధిగా సేవలు**




**హైదరాబాద్,జూన్ 18 (ప్రభాత ఉదయం)**

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన వెబ్‌సైట్‌తో పాటు అనుబంధ ఆన్‌లైన్ సేవలు షెడ్యూల్ చేసిన సర్వర్ నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 26 నుంచి 28 వరకు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ÷ఎమారు ఐదేళ్ల తర్వాత చేపడుతున్న ఈ సర్వర్ నిర్వహణ పనుల ద్వారా సర్వర్ వ్యవస్థలు మరింత సజావుగా పనిచేయడం, భద్రతా ప్రమాణాలు బలోపేతం కావడం, సేవల నాణ్యత మెరుగుపడడం కోసం ఈ తాత్కాలిక విరామం అవసరమని ఆయన పేర్కొన్నారు. అయితే జూన్ 26న మొహరమ్, జూన్ 28న ఆదివారం ప్రభుత్వ సెలవు దినాలు కావడంతో, మధ్యలో ఉన్న జూన్ 27న ఒక్కరోజు మాత్రమే ప్రభుత్వ పని దినంలో రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం కలుగుతుందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దీంతో సాధారణ ప్రజలకు కలిగే అసౌకర్యం

..మిగతా 2లో

## ఫ్యూచరే లేనోళ్లు ఫ్యూచర్ సిటీని

# రద్దు చేస్తాననడం హాస్యాస్పదం

**మొదటి పేజీ తరువాయి...**

ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెపకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు. ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల



పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెపకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎవరేమనుకున్నా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి అన్నారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ మేర ఈ పనులు చేపడతామని చెప్పారు. సబర్మతి, గంగా రివర్‌ఫ్రంట్‌ల కంటే మెరుగ్గా అంతర్జాతీయ స్థాయిలో దీన్ని తీర్చిదిద్దుతామన్నారు. కాలుష్య రహిత వాతావరణం ప్రజలకు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నాం. నగర అవసరాల కోసం 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ లేని నేతలు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని చెబుతున్నారు. వాళ్ల ఫ్యూచర్‌ను ప్రజలు నిర్ణయిస్తే, ఫాంహౌస్‌కు పరిమితమయ్యారు. ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తానన్న ఆయన ఈసారి సిద్దిపేటలో గెలవరు. కొందరు ఎన్జీటీలో కేసులు వేస్తున్నారు. మూసీలో కాలుష్యం కంటే కల్వకుంట్ల వాళ్ల కడుపులో కాలుష్యమే ఎక్కువ. ఎవరు అడ్డుపడినా అంతర్జాతీయస్థాయిలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించి తీరుతాం అని అన్నారు. కేసీఆర్ ఫ్యామిలీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. గుర్రంగూడలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులను వర్చువల్ గా ప్రారంభించారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే అడ్డుపడుతున్నారని.. మూసీలో ఉండే కాలుష్యం కంటే కల్వకుంట్లోళ్ల కడుపులో విషం ఎక్కువని అన్నారు. మూసీ పునరుజ్జీవం వద్దంటున్న సుధీర్ రెడ్డి గతంలో మూసీ కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఎలా తీసుకున్నారని ప్రశ్నించారు. భూకబ్జాలతో ప్రజలకు సమస్య రావొద్దని హైడ్రా తెచ్చామని హైడ్రాను భూతంలా చూపిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని కబ్జాదారుల భరతం పడుతుందని అన్నారు. ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. మన హైదరాబాద్ కు ఆ పరిస్థితి రావొద్దని మొక్కల పెంపకం చేపట్టామని అన్నారు.

# మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటి పేజీ తరువాయి...**

మరో 17 పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై భట్టి విక్రమార్క స్పందిస్తూ... అసంపూర్తిగా మిగిలిపోయిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పనులు ఎక్కడా ఆగకుండా ఒక నిర్ణీత టైమ్ క్యాలెండర్‌ను రూపొందించుకుని, దాని ప్రకారమే పనులు పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, మిగిలిన 17 పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు మరియు వారిని ఆర్థికంగా నిలబెట్టడానికి రాజీవ్ యువ వికాసం' పథకం ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రిస్టియన్ మైనార్టీల సంక్షేమం కొరకు ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను క్రిస్టియన్ మైనార్టీ యువత స్వయం ఉపాధి రంగంలో రాణించడానికి తగిన ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కేటాయిస్తామన్నారు. మైనార్టీ సంస్థలకు సంబంధించిన విలువైన వక్ఫ్ మరియు ఇతర భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు తగిన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే, మైనార్టీల స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం తక్షణమే ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో స్మశాన వాటికల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను సేకరించి కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ నగరంలో జరగబోయే మొహర్రం వేడుకల సందర్భంగా, 9వ రోజున నిర్వహించే ప్రత్యేక కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కోరగా.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, తప్పకుండా హాజరవుతానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఫైనాన్స్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా, మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ ఉన్నారు.

# నెత్తురోడిన రాష్ట్ర రహదారులు

మొదటి పేజీ తరువాయి...

సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కారులో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ప్రమాదంతో హైవేపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు ట్రాఫిక‌న్ను క్లియర్ చేసేందుకు యత్నించారు. వికారాబాద్‌జిల్లా పరిగి మండలం చిగురాల్‌పల్లి వద్ద బైకన్ను టిప్పర్ లారీ ఢకొెంది. ఈ ప్రమాదంలో మోమిన్‌కలాన్‌కు చెందిన జావీద్‌పాషా




(30) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న కారు, డీసీఎం వ్యాన్ సిరిసిల్ల బైపాస్‌పై ఢకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న అభిషేక అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారిది జగిత్యాలగా తెలుస్తోంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# నేరగాళ్లకు అడ్డాగా మారిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్

**మొదటి పేజీ తరువాయి...**

ఎక్కువగా వినియోగిస్తున్నారని దుయ్యబట్టింది. ఈ మేరకు దిల్లీ హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. నీట్ రీఎగ్జామ్ నేపథ్యంలో దేశంలో టెలిగ్రామ్ వినియోగంపై కేంద్రం ఇటీవల తాత్కాలిక నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణలో భాగంగా కేంద్రం గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా దుమారం లేపిన నేపథ్యంలో జూన్ 21న రీటెస్ట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షకు సంబంధించిన కొన్ని ముఠాలు టెలిగ్రామ్ వేదికగా తపడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల దీనిపై కేంద్రం తాత్కాలిక నిషేధం విధించింది. ప్రశ్నపత్రాల లీకేజీ,తపడు వార్తల వ్యాప్తిని నివారించేందుకు, మోసపూరిత నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. జూన్ 22 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించింది. ఈ సందర్భంగా క్రిమినల్ నెట్‌వర్క్‌లు, అతివాద ముఠాలు, సైబర్ నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేస్తున్న తీరును కేంద్రం అందులో వివరించింది. గోప్యతకు సంబంధించి టెలిగ్రామ్‌లో ఉన్న అధునాతన ఫీచర్లు క్రిమినల్ నెట్‌వర్క్‌లను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంది.



ఇందులోని ప్రైవసీ సెట్టింగ్‌లతో యూజర్లు తమ టెలిగ్రామ్ ఐడీలు, ఫోన్ నంబర్లు వంటి గుర్తింపు వివరాలను దాచిపెట్టేందుకు వీలు లభిస్తోంది. దీనివల్ల అసలు వ్యక్తులు ఎవరో గుర్తించడం దర్యాప్తు అధికారులకు కష్టంగా మారుతోంది. ఈ ఫీచర్ల వల్లే నేరగాళ్లు ఈ యాప్‌ను దుర్వినియోగం చేసి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దోపిడీ, ఉగ్రదాడులు, మోసాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది కొత్త డార్క్ వెబ్‌గా మారింది. క్రిమినల్స్ డార్క్ వెబ్ లింకలేతో పరస్పరం అనుసంధానం చేసుకుంటున్నారు. దీంతో అధికారులు వారిని ట్రాక చేయలేక పోతున్నారని కేంద్రం తమ అఫిడవిట్‌లో ఆరోపించింది. ఇక, హింసాత్మక, తీవ్రవాదం, ఉగ్రవాద సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి టెలిగ్రామ్ గ్రూపులు, ఛానెళ్లను ఉపయోగిస్తున్నారని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల తపడు సమాచారం వేగంగా వ్యాప్తి చెందుతోందని, ఫలితంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతోందని ఆరోపించింది. పిల్లలపై లైంగిక దాడుల వంటి దృశ్యాలను ఈ యాప్ గ్రూప్‌ల్లో విపరీతంగా షేర్ చేస్తున్నట్లు తెలిపింది. సైబర్ నేరగాళ్లు ఈ వేదికపై నకిలీ ఖాతాలను సృష్టించి ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నారని మండిపడింది. ఈ మెసేజింగ్ ప్లాట్ ఫామ్ దుర్వినియోగంపై ఇటీవలి కాలంలో నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌కు ఫిర్యాదులు పెరిగినట్లు పేర్కొంది. హ్యాకర్ గ్రూప్‌లు కూడా ఈ టెలిగ్రామ్ ఛానళ్లను ఉపయోగించి పెద్ద ఎత్తున డేటా చౌర్యానికి పాల్పడుతున్నట్లు కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అంతేగాక, యూజర్ల వ్యక్తిగత డేటా అయిన మొబైల్ నంబర్లు, ఆధార్ వివరాలు, ఇతర సున్నితర సమాచారాన్ని యాక్సెస్ చేసేలా టెలిగ్రామ్ బాట్స్ పనిచేస్తుండటంపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మాధ్యమంలో పైరసీ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, కాపీరైట్ కంటెంట్ కూడా ప్రసారమవుతున్న విషయాన్ని కేంద్రం కోర్టు దృష్టికి తీసుకెళ్లింది

## రాయదుర్గం భూముల వేలంపై స్టే

**మొదటి పేజీ తరువాయి...**

ఎకరాకు రూ.237కోట్ల చొపన గౌరా వెంచర్స్ కొనుగోలు చేసింది. అయితే, ఆ భూమిలో ఐదు ఎకరాలు తమదేనంటూ హైకోర్టును ఎస్బీఐ బ్యాంక ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సర్వే నెంబర్ 83/1లోని 5 ఎకరాల భూమి తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాయదుర్గం భూముల వేలంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఎస్‌బీఐ, టీజీఐఐసీ, గౌర వెంచర్స్‌కు నోటీసులు జారీ చేసింది. రాయదుర్గంలోని పన్మక్తలో టీజీఐఐసీ జరిపిన భూముల వేలంపై ఇటీవల ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములు తమవేనంటూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వేలంపై స్టే విధించింది. ఇటీవల జరిగిన వేలంలో అక్కడ ఎకరం రూ.237 కోట్లు పలికిన సంగతి తెలిసందే. సర్వే నం.83/1లో ఐదు ఎకరాల భూమిపై హక్కులు కోరుతూ ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. మే 6న జారీ చేసిన వేలం నోటిఫికేషన్‌తోపాటు తదనంతరం జరిగిన భూ విక్రయాన్ని, తమ వినతిపత్రాన్ని తిరస్కరిస్తూ మే 20న జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సవాల్ చేస్తూ ఎస్‌బీఐ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసింది. రాయదుర్గంలో ఎస్‌బీహెచ్‌కు 2010లో ఐదెకరాల భూమిని ప్రభుత్వం కేటాయించగా ఇందుకోసం రూ.13.33 కోట్లను చెల్లించింది. ఎస్‌బీఐలో ఎస్‌బీహెచ్ విలీనం కాగా, గతంలో ఈ స్థలంలో ఉన్న రెండు ఏటీఎంలను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. 2020లో గత ప్రభుత్వం భూకేటాయింపును రద్దు చేయగా ఎస్‌బీఐ హైకోర్టును ఆశ్రయించింది. కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ.. ఎస్‌బీఐ అభ్యర్థనను పునఃపరిశీలించాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం 2024లో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ కేటాయింపును రద్దు చేయడంతో ఎస్‌బీఐ మరోసారి హైకోర్టును ఆశ్రయించింది.

### హర్మ్యూజ్ తెరుచుకున్నా

## ఇంధన ధరలు తగ్గవు

**ఇప్పట్లో తగ్గించే ఉద్దేశ్యం లేదన్న కేంద్రం**

**న్యూఢిల్లీ, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

అమెరికా- ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందంతో పశ్చిమాసియా సంక్షోభానికి తెరపడింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు దిగిరానున్నాయి. అయితే, ముడి చమురు ధరలు తగ్గినా.. భారత్‌లో వెంటనే ఇంధన ధరలను మాత్రం తగ్గించలేమని కేంద్రం తాజాగా స్పష్టం చేసింది. పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇటీవల ఇంధన ధరలు పెంచడంపై గురువారం మాట్లాడారు. లీటరుకు దాదాపు రూ.3.94 మాత్రమే పెంచామన్నారు. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినంత మాత్రాన.. ఆ పెంపును వెంటనే తగ్గించలేమన్నారు. హర్మ్యాజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ.. ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో తక్కువ ధరకు లభించే ముడి చమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. ఇలా పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని స్పష్టంచేశారు. ఇక, పశ్చిమాసియా యుద్ధం మొదలైనప్పటి నుంచి దేశంలోని చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయన్నారు. ఆ సమయంలో ఇంధన ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించేందుకు ఏ రాష్ట్రం ముందుకు రాలేదన్నారు. దీంతో ఆ భారమంతా కేంద్రంపై పడిందన్నారు. దీని కారణంగా కేంద్రం రూ.12వేల కోట్ల మేర ఆదాయం కోల్పోయిందన్నారు.

## ఆధార్ కార్డు ఐడెంటిటీకి మాత్రమే

**మొదటి పేజీ తరువాయి...**

వెంటను స్పందించాలని సుప్రీంకోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసం, న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ పిటిషన్‌ను విచారించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వం, అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్ గా మాత్రమే వాడాలని పౌరసత్వం, నివాసం, అడ్రస్, పుట్టిన తేదీకి సంబంధించిన రుజువుగా వినియోగించకుండా కేంద్ర, రాష్ట్ర, ఎన్నికల సంఘాలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు పిటిషనర్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్. ఓటరు నమోదుకు బర్త్ డేట్, రెసిడెంట్ ప్రూఫ్ లకు ఆధార్ కార్డును వినియోగిస్తున్నారని, ఇది ఆధార చట్టానికి విరుద్ధమని పిటిషనర్ వాదించారు. ఆధార్ చట్టం, 2016లోని సెక్షన్ 9 'ఆధార్ పౌరసత్వానికి లేదా రెసిడెంట్ కు ప్రూఫ్ కాదని స్పష్టంగా తెలిపింది ఉడాయ్. అయినప్పటికీ, ఆధార్‌ను స్కూల్ అడ్మిషన్లు,ప్రాపర్టీ కొనుగోలు, బర్త్ ప్రూఫ్ రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పొందడం కోసం వయస్సు, పౌరసత్వం, నివాస ధృవీకరణ పత్రంగా ఉపయోగించడమే కాకుండా, కొత్త ఓటరు నమోదుకు, పుట్టిన తేదీకి, నివాస ధృవీకరణ పత్రంగా కూడా వాడుతున్నారు. ఈ విధంగా, చొరబాటుదారులు, అక్రమ వలసదారులు ఆధార్‌ను ఉపయోగించి వివిధ డాక్యుమెంట్లను పొందుతున్నారని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలలో ధృవీకరణ వ్యవస్థను సమగ్రంగా ప్రక్షాళన చేయాలని, సంస్కరణలను పర్యవేక్షించేందుకు విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని పిటిషన్‌లో కోరారు.

## రిజిస్ట్రేషన్ సర్వర్ నిర్వహణ పనులు

**మొదటి పేజీ తరువాయి...**

అత్యల్పంగా ఉండేలా ఈ షెడ్యూల్ రూపొందించామని తెలిపారు. ప్రజలు తమ రిజిస్ట్రేషన్ సంబంధిత పనులను ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని, జూన్ 29వ తేదీ నుంచి అన్ని సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. శాఖ నిర్వహణ పనులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

### 30న రైతు భరోసా

## నిధులు విడుదల

**కేబినేట్ భేటీలో పలు అంశాలపై చర్చ**

**వివరాలు వెల్లడించిన మంత్రి ఉత్తమ్ కుమార్**

**న్యూఢిల్లీ, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

ఈనెల 30వ తేదీన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వరుసగా తొమ్మిది రోజుల పాటు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం ఈ నిధులను జమ చేయనుంది. 30న ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిరలో నిర్వహించే సభలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు. రైతు భరోసా కింద రైతులకు ప్రభుత్వం ఏటా ఎకరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ పెట్టుబడి సాయాన్ని రెండు పంటల కాలాలకు ఖరీఫ్, రబీ కాలంలో విడగొట్టి, ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ. 6,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. మరోవైపు.. 23వ ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకం సంబంధిత నిధులను కేంద్రం ఈ నెల 20న విడుదల చేయనుంది. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని తారకేశ్వర్‌లో జరిగే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు.

# నిధులు ఎన్నయినా ఫర్వాలేదు..
# పత్తికుంటను సుందరంగా అభివృద్ధి చేయండి

### ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

వినాయక్ సాగర్ గా పిలువబడుతూ, ప్రతి యేటా వేలాది గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న హనుమాన్ నగర్ పత్తికుంట ను అభివృద్ధి చేయడానికి అధిక నిధులు కేటాయించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ నీటిపారుదల శాక, జీహెచ్ఎంసీ ఇం జనీరింగ్ విభాగాలకు సూచించారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ నరేందర్ గౌడ్, నీటిపారుదల శాక ఈఈ మల్లేశ్, ఏఈ భాను, రెవెన్యూ విభాగం సిబ్బంది సాంబరాజు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ వై.శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగుచెరువు మహేశ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, రగడంపల్లి శ్రావణ్, వీపీ లలిత్, ఎం ఎ నయీమ్, మంగలారం శ్రీకాంత్, ఎం



పత్తి కుంట ను సందర్శించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి..

శ్రీకాంత్ లతో కలసి ఆయన గురువారం పత్తికుంట ను పరిశీలిం చారు. పత్తికుంట లో ప్రతి సంవత్సరం రాజేంద్రనగర్, బహదూర్పుర, చేవెళ్ల నియోజకవర్గాల తో పాటు కార్వాన్ నియోజకవర్గం నుంచి వేలాది వినాయకులను నిమజ్జనం చేస్తున్నారన్నారు. ఈ నేపధ్యంలో పతి బికుంట లో పూడిక తీసి, చుట్టు వాకింగ్ ట్రాక్,



పత్తి కుంట వద్ద జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

పెన్సింగ్, గార్డెనింగ్ కోసం రూ.2 కోట్లయినా ఫర్వాలేదు అంచనాలు తయారు చేసి మంజూరికి పంపించాలన్నారు. పత్తికుంట ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. వర్గాలు పూర్తిగా పడకముందే పనులు ప్రారంభించేటట్లు చూడాలన్నారు.



ఔటర్ రింగ్ రోడ్డు పై మైనర్ బాలుడు కారు నడపడం తో ఆ కారును స్వాధీనం చేసుకున్న ట్రాఫిక్ పోలీసులు

## ఔటర్ రింగురోడ్డులో కారు నడిపిన మైనర్ బాలుడు

### బాలుని తండ్రి పై కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు

**బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

ఐదవ తరగతి చదువుతున్న తన 11 సంవత్సరాల వయస్సు గల కుమారుని చేత ఔటర్ రింగురోడ్డుపై కారు డ్రైవింగ్ చేయించిన తండ్రి పై పలు సెక్షన్ల ప్రకారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. బాలుడు కారు ను నడుపుతున్న విషయాన్ని గమనించిన వాహనదారులు వీడియో తీసి సోషల్ మీడియా లో పోస్ట్ చేయడంతో అప్రమత్తమైన రాజేంద్రనగర్ పోలీసులు ఆ కారును స్వాధీనం చేసుకుని, కారు యజమానిపై కేసులు నమోదు చేశారు. వివరాలను రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు వెల్లడించారు. టోలిచౌకి కి చెందిన వ్యాపారి అబ్దుల్ హాది తన 11 సంవత్సరాల కుమారుడు తో కలసి సైబర్ స్టార్ కారు టీజీ07 ఏఆర్ 6111 గచ్చిబౌలి నుంచి శంషాబాద్ వైపు ఈ నెల 11వ తేదీన ప్రయాణం చేశాడు. ఎగ్జిట్ 17, 18 మధ్యలో తన కుమారుడు 11 సంవత్సరాల బాలున్ని డ్రైవింగ్ సీట్లో కూర్చొబెట్టి కారును నడిపించాడు. అది గమనిం చిన నెటిజన్లు వీడియో తీసి సోషల్ మీడియా లో పెట్టడంతో అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు ఆ కారును గుర్తించి కారు యజమాని అబ్దుల్ హాదిని పట్టుకుని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. మైనర్ డ్రైవింగ్, డేంజరస్ డ్రైవింగ్, పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించడం లాంటి సెక్షన్ల ప్రకారం అబుల్ హాదీ పై కేసులు నమోదు చేసి జరిమాన విధించారు. తదుపరి చర్యల నిమిత్తం రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగిస్తామని ట్రాపిక్ ఇన్స్పెక్టర్ సీహెచ్ రాజు తెలిపారు.





సులేమాన్ నగర్, శాస్రిపురం డివిజన్ లలో శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ తో కలిసి పర్యటిస్తున్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

## సులేమాన్ నగర్, శాస్త్రీపురం డివిజన్లలో శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ పర్యటన

**బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

సులేమాన్ నగర్, శాస్త్రీపురం డివిజన్లలో వర్షం నీరు నిల్వ ఉం డే ప్రాంతాలలో గురువారం శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్ తో కలసి రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. వరద నీరు నిల్వ ఉండకుండ కావాల్సిన అన్ని బిజాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. వరద నీరు నిలవడానికి గల కారణాలను తెలుసుకుని పనులు చేపట్టాలన్నారు. వర్షం వచ్చినప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలన్నారు. ఈ పర్యటన లో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ నరేందర్ గౌడ్, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, మాజీ కార్పొరేటర్ హబీబ్ జైన్ ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను అరికట్టాలి

### సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్.మల్లేష్

**రాజేంద్రనగర్,జూన్18(ప్రభాత ఉదయం)**

ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులను అరికట్టాలని సిపిఐ గండిపేట్ మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ అన్నారు.ప్రైవేట్ పాఠశాలల తీరును ఆయన ఎండగట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలను రద్దు చేసినప్పటికీ సుమారు 184 ప్రైవేట్ పాఠశాలలు గండిపేట్ మండలంలో ఉన్నాయన్నారు.బుక్స్ పేరుతో,యూనిఫామ్ పేరుతో,అధిక క్లాసుల పేరుతో,విద్యార్థుల తల్లిదండ్రుల ముక్కు పిండి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్య తీసుకోవాలని,అదేవిధంగా విద్యతోపాటు విద్యార్థులకు ఆటలు కూడా ముఖ్యమేనని,కొన్ని పాఠశాలలలో గ్రౌండ్ లు కూడా లేవని ఎద్దేవా చేశారు.కొన్ని పాఠశాలలు ఇరుకైన గదులలో విద్యాబోధన చేస్తున్నారని,విద్యార్థులకు అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని నిబంధనలకు వ్యతిరేకంగా నడిచే పాఠశాలలపై తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతూ గండిపేట్ మండల విద్యాధికారి వెంకటేశంను కోరారు.

## మల్కారంలో ఘనంగా వన మహోత్సవం...

### మొక్కలు నాటిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,జూన్18(ప్రభాత ఉదయం)**




ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామంలో గురువారం 'వన మహోత్సవం' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పచ్చదనం పెంపొందించడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన అందరి సామాజిక బాధ్యత అని గుర్తుచేశారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా,వాటిని కంటికి రెప్పలా సంరక్షించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు,మల్కారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అన్ని ఎన్నికలలో బీజేపీ విజయం ఖాయం : గుడిసె యాదయ్య

**బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అన్ని ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ నాయకులు గుడిసి యాదయ్య ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన ప్రభాత ఉదయం ప్రతినిధి తో మాట్లాడుతూ, బీజేపీ పార్టీ అంటే మన పార్టీ అనే భావన ప్రతి ఒక్కరిలో వచ్చిందన్నారు. త్వరలో జరుగనున్న జీహెచ్ ఎంసీ ఎన్నికల లో, సైబరాబాద, మల్కాజిగిరి కార్పోరేషన్ ఎన్నికలలో బీజేపీ విజయం ఖాయమన్నారు. రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల లో అన్ని డివిజన్ లను బీజేపీ గెలుచుకుంటుందని గుడిసె యాదయ్య జోస్యం చెప్పారు.




యూ సీ డీ విభాగం సిబ్బంది తో సమావేశమైన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

## మరిన్ని మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలి

**బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

నూతన మహిళా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు కు అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (యూసీడీ) విభాగం లో పనిచేస్తున్న ప్రాజెక్టు ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మరింత పట్టుదలతో పనులు చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో యూసీడీ విభాగం సిబ్బంది తో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్యాంకు రుణాల లింకేజీల పురోగతి కోసం కృషి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వాహణ, అభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు. ఇం దిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అమలు గురించి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సిబ్బంది ప్రతి ఒక్కరు భాగస్వాములై పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.


# స్వధర్మాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్షించాలి

### దైవానికి సముచితమైన స్థానాన్ని రాజ్యాంగబద్ధంగా కల్పించుకోవాలి

### చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకులు ఎంవీ రంగరాజన్ పిలుపు

**మొయినాబాద్,జూన్18(ప్రభాత ఉదయం)**





ధర్మాన్ని రక్షించాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని చిలుకూరు బాలాజీ దేవాలయ అర్చకులు ఎంవీ రంగరాజన్ పేర్కొన్నారు.హైదరాబాద్ కు చెందిన ఆంజనేయులు గురుస్వామి 8 నెలల పాటు 25200 కిలోమీటర్లు పాదయాత్ర చేసి18 శక్తి పీఠాలు దర్శించుకుని గురువారం చిలుకూరు బాలాజీ దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు ఆంజనేయులు స్వామిని పూలమాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా అర్చకులు రంగరాజన్ మాట్లాడుతూ..దైవానికి సముచిత స్థానాన్ని రాజ్యాంగబద్ధంగా కల్పించుకోవాలని అన్నారు.ఈ దేశాన్ని,ధర్మాన్ని రక్షించుకోవడంతో పాటు మన దేవాలయ వ్యవస్థను కాపాడుకోవాలని అన్నారు.ఈ మూడింటిని ఈ పాదయాత్ర సాధిస్తుందనే విశ్వాసాన్ని రంగరాజన్ ప్రదర్శించారు.అఖండ భారత దేశంలోని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అందరినీ కలిపేది దైవ సన్నిధానాలేనని చెప్పారు.దేశాన్ని ఏకం చేసేది శక్తి పీఠాలు,దేవాలయాలు ప్రార్థన స్థలాలనీ ఆయన పేర్కొన్నారు.దేశాన్ని ఒకటి చేయడం కోసం,ప్రపంచంలో శాంతి నెలకొల్పడం కోసం ఈ పాదయాత్ర చేయడం అభినందనీయం అన్నారు.ఈ యాత్ర ద్వారా అందరిలో సద్భావన రావాలని ఆయన ఆకాంక్షించారు.ధర్మాన్ని రక్షించడం కోసం ఆంజనేయులు పాదయాత్ర చేశారని అన్నారు.దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.8 నెలల పాటు ఎండకు వానకు చలికి తట్టుకొని పాదయాత్ర చేయడం మామూలు విషయం కాదన్నారు.బెంగళూరులోని చాముండేశ్వరి ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభించి ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో ఉన్న శారదా పీఠం సరస్వతి మాత ఆలయం వరకు పాదయాత్ర చేసి అమ్మవారి దర్శనం చేసుకోవడంగొప్ప విషయం అని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.ఆయన కుటుంబ సభ్యులు,ప్రజల సహకారంతోపాటు దేవుడి ఆశీర్వాదంతోనే ఈ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయగలిగారని అన్నారు.ఆయనపై చిలుకూరు బాలాజీ అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు.యాత్ర చేపట్టిన ఆంజనేయులు గురుస్వామి మాట్లాడుతూ..లోక కళ్యాణం,గో సంరక్షణతోపాటు దేశ ప్రజలందరూ బావుండాలనే ఆలోచనతో ఈ పాదయాత్ర చేపట్టడం జరిగింది తెలిపారు.తమ కుటుంబ సభ్యులతోపాటు ప్రజలందరి సహకారం దేవుడి ఆశీర్వాదంతోనే ఈ యాత్ర పూర్తి చేయగలరని పేర్కొన్నారు.నేడు శుక్రవారం శ్రీశైలంలో అధికారికంగా పాదయాత్ర ముగించనున్నట్లు తెలిపారు.

**ఘన స్వాగతం**

పాదయాత్ర ముగించుకొని చిలుకూరు బాలాజీ దేవాలయానికి వచ్చిన ఆంజనేయులు గురు స్వామికి ఘన స్వాగతం లభించింది.బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.స్వామి వారి దర్శనానంతరం చిలుకూరు బాలాజీ ఆలయం అర్చకులతో పాటు బజరంగ్ ధళ్ నాయకులు,కార్యకర్తలు,భక్తులు ఆంజనేయ స్వామిని ఘనంగా సన్మానించారు.లోకకల్యాణం కోసం పాదయాత్ర చేపట్టిన ఆయన్ను భక్తులందరూ అభినందించారు.కార్యక్రమంలో అర్చకులు సురేష్ శర్మ,బాలస్వామి,భజరంగ్ ధళ్ మండల ప్రముఖ విజయ్ పాండు,గోరక్షణ సమితి ప్రముఖ శ్రీనివాస్,జిల్లా నాయకులు నందకిషోర్,కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**రసీదుల్లో ఇష్టానుసారం నిబంధనల ముద్రణపై ఆగ్రహం.**

**ప్రభుత్వం సూచించిన వరి వంగడాలనే విక్రయించాలి.**

**విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.**





**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రభాత ఉదయం)**

గడువు ముగిసిన, విడిగా ఉండే, నకిలీ విత్తనాలను రైతులకు అంటగడితే సహించేది లేదని, సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు.గురువారం గద్వాలలోని పాత బస్టాండ్ లో పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు కంపెనీలకు చెందిన వివిధ రకాల విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. వానాకాలం 2026 సీజన్ కు సంబంధించి వ్యవసాయ శాఖ సూచించిన ఎనిమిది రకాల వరి వంగడాలను మాత్రమే రైతులు సాగు చేయాల్సి ఉన్నందున డీలర్లు వాటిని మాత్రమే విక్రయించాలన్నారు. బిపిటి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638, డబ్ల్యూ జిఎల్ 962, డబ్ల్యూజిఎల్ 44, జేజిఎల్ 1798, జైశ్రీరామ్, హెచ్ఎంటి (సోనా) రకాలకు మాత్రమే ప్రభుత్వం ఈ ఏడాది బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు నానో యూరియాను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి పెస్టిసైడ్, సీడ్స్ దుకాణాల వద్ద స్టాక్ బోర్డ్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేసి అందులో సమగ్ర వివరాలను పొందుపరచాలన్నారు. ఆయా రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దుకాణాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుపుకోవాలని డీలర్లకు సూచించారు. పలువురు డీలర్లు రైతులకు ఇచ్చే రసీదుల్లో ఇష్టానుసారం సొంతంగా నిబంధనలను ముద్రించడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత డీలర్లకు నోటీసులు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని ప్రధాన రహదారుల్లో, ముఖ్యమైన కూడళ్లలో ఇష్టానుసారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే ప్రకటనల బోర్డులను తొలగించాలని, ఫ్లెక్సీల కారణంగా ఇబ్బందులు ఉన్నందున వెంటనే తీసివేయించాలని మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ కు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసాయ అధికారి ప్రతాప్ కుమార్, టెక్నికల్ ఏవోలు చంద్రశేఖర్, భవాని తదితరులున్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18 ( ప్రభాత ఉదయం )**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం గట్టు మండలంలోని ముసల్మాందొడ్డి రిజర్వ్ ఫారెస్ట్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు స్థానిక ప్రజలు కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అడవుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అడవులు పెరిగితేనే వర్షాలు సమృద్ధిగా కురిసి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ ముషాహిదా బేగం, ఎంపీడీవో చెన్నయ్య, సర్పంచ్ సాకి దేవిడ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్, డీఆర్ఓ జకీరుద్దీన్, సుమలత, ఎఫ్ఎస్ఓ ప్రసూన, మన్యమయ్య, ఎఫ్‌బీఓ శ్వేత, సిబ్బంది ఖలీల్ అహ్మద్, మహిళా సంఘాల సభ్యులు, ఎన్‌సీసీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే ఉద్యోగాల పేరిట ఘరానా మోసం: రూ.16.80 లక్షలు టోకరా!

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18 ( ప్రభాత ఉదయం)**



తాను రైల్వే ఉద్యోగినంటూ నమ్మించి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ లక్షలాది రూపాయలు వసూలు చేసిన ఒక ఘరానా మోసం జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలో వెలుగుచూసింది. ఉద్యోగాలు రాకపోగా, డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా తాము మోసపోయామంటూ బాధితులు నిందితుడిపై ధరూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదుమేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. ధరూర్ ఎస్ఐ నందీకర్ తెలిపిన వివరాల ప్రకారం... గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన పుల్లన్న అనే తాను రైల్వేలో ఉద్యోగిగా పనిచేస్తున్నానని, ఆయా గ్రామాలలో నిరుద్యోగుల తల్లిదండ్రులను నమ్మించాడు. ఇతని మాయమాటలు నమ్మిన ధరూర్ మండలం అల్వాల్ పాడు గ్రామానికి చెందిన కొందరు నిరుద్యోగుల తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉద్యోగాలు వస్తాయేమో అని ఆశపడి పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చారు. బాధితుల నుంచి నిందితుడు పుల్లన్న సుమారు రూ. 16.80 లక్షల వరకు వసూలు చేశాడు. డబ్బులు తీసుకుని చాలా కాలం గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోవడంతో బాధితులకు అనుమానం వచ్చింది. తమ డబ్బులు తమకు తిరిగి ఇచ్చేయాలని వారు పుల్లన్నపై ఒత్తిడి తెచ్చారు. దీనితో నిందితుడు అందుబాటులోకి రాకపోవడంతో... తాము మోసపోయామని గ్రహించిన బాధితులు ఇటీవల ధరూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ధరూర్ ఎస్ఐ నందీకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**నిరుద్యోగులు మోసపోవద్దు: ఎస్ఐ నందీకర్**

“రైల్వే లేదా ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వచ్చే దళారులను నమ్మి నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. ఉద్యోగాల నియామకాలు అన్నీ అధికారిక బోర్డుల ద్వారా పారదర్శకంగా జరుగుతాయి. ఇలాంటి మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.”

--- నందీకర్, ధరూర్ ఎస్ఐ

# రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం

**బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**



కార్తీక్

ఆగి ఉన్న లారీ ఢీ కొట్టడంతో ప్రైవేటు ఉద్యోగం చేసే ఓ య వకుడు దుర్మరణం చెందాడు. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున 3 గంటలకు రాజేం ద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం సమీపంలో చోటుచేసుకుంది. వివరాలను ఎస్ఐ రాజ్ కుమార్ వెల్లడించారు. గుంటూరు కు చెందిన కార్తీక్ (24) కూకట్పల్లి లో నివాసం ఉంటు ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటున్నాడు. గురువారం తెల్లవారు జామ న తన యమహా బైక్ పై శంషాబాద్ నుంచి కూకట్ పల్లి వెళుతున్నాడు. తెల్లవారు జామున 3 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం సమీపంలో ఆగి ఉన్న లారీ ని వేగం గా వచ్చి ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కార్తీక్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలిం చారు. కార్తీక్ తండ్రి కరీముల్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 10వ తరగతి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన స్విగ్గి డెలివరి బాయ్‌కు మూడు సంవత్సరాల జైలు

**బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం):**



తోకలి సురేష్ కుమార్

10వ తరగతి చదివే మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిం చిన స్విగ్గి డెలివరీ బాయ్ గా పనిచేసే 22 సంవత్సరాల యువకునికి రాజేంద్రనగర్ పోక్సో కోర్టు న్యాయమూర్తి టి శ్రీనివాస్ మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 3వేల జరిమాన విదిస్తు గురువారం తీర్పు వెలువడించింది. స్పెషల్ పబ్లిక్ పాసిక్యూటర్ బి వెంకటేశ్వర్రెడ్డి వివరాలను వెల్లడించారు. అతాపూర్ సాయినగర్ కు చెందిన ఓ బాలిక స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఆ పక్కన ఉన్న హోటల్లలో పార్సల్ లు తీసుకువెళ్లి స్విగ్గి డెలివరీ బాయ్, నందిమున్లయిగూడ కు చెందిన లక్ష్మీనారాయణ కుమారుడు తోకలి సురేశ్ కుమార్ (22) ఆ బాలిక పై కన్నేసి వెంటపడ్డాడు. బాలిక కుటుంబ సభ్యులు ఎన్ని మార్లు చెప్పినా పట్టించుకోలేదు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్ధించడంతో బాలిక తల్లి అత్తాపూర్ పోలీసులకు 2021 సెప్టెంబరు 23న ఫిర్యాదు చేసింది. అప్పట్లో కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ సేవ్యా నాయక్ కేసు నమోదు చేశాడు. రాజేంద్రనగర్ రేప్ అండ్ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి టి శ్రీనివాస్ పలువురిని విచారించి నిందితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.3వేల జరిమాన విదిం చారు.

# మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డ జిమ్నాస్టిక్ అండ్ కరాటే కోచ్‌కు 20 సంవత్సరాల జైలు శిక్ష

**బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**



కె కిరణ్ సాయి

మూడున్నర సంవత్సరాల బాలిక పట్ల అసభ్యంగా ప్రదర్శించిన 24 సంవత్సరాల జిమ్నాస్టిక్ అండ్ కారాటే కోచ్ కు 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.20 వేల జరిమాన విదిస్తు రాజేంద్రనగర్ పోక్సో కోర్టు న్యాయమూర్తి టి శ్రీనివాస్ తీర్పు వెలువడించారు. వివరాలను స్పెషల్ పబ్లిక్ పాస్యిక్యూటర్ బి వెంకటేశ్వర్ రెడ్డి వెల్లడించారు. మియాపూర్ లో గల ఓ ప్లే స్కూల్ లో జిమ్నాస్టిక్ అండ్ కరాటే కోచ్ గా పనిచేసే మియాపూర్ దీప్తి శ్రీ నగర్ కు చెందిన శంకర్ కుమారుడు కుర్ర కిరణ్ సాయి (24) ఆ ప్లే స్కూల్ లో చదివే మూడున్నర సంవత్సరాల వయస్సు గల బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆ బాలిక ప్లే స్కూల్ కు వెళ్లనని ఏడ్చేది. అది తెలియని తల్లిదండ్రులు బాలికను ప్లే స్కూల్ కు పంపిస్తునే ఉండేవారు. చివరకు ఆ బాలిక తల్లిదండ్రులకు జిమ్నాస్టిక్ అండ్ కారెట్ కోచ్ తన పట్ల చేసిన అఘాయిత్యాన్ని తెలుపడంతో వారు ప్లే స్కూల్ కు వెళ్లి ప్రశ్నించారు. దానికి ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ చిక్కముక్కు దీపిక అలాంటిదేమి లేదని తమ స్కూల్ టీచర్ కు వత్తాసు పలికింది. దీంతో ఆ బాలిక కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రాజేంద్రనగర్ పోక్సో కోర్పు 18 మందిని విచారించి నిందితుడు కుర్ర కిరణ్ సాయి కి 20 సంవత్సరాల జైలు శిక్ష. రూ.20 వేల జరిమాన, కిరణ్ సాయి కి సహకరించిన ప్రిన్సిపాల్ చిక్కముక్కు దీపిక కు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 3వేల జరిమాన విదిస్తు న్యాయమూర్తి టి శ్రీనివాస్ తీర్పు వెలువడించారు. బాధిత కుటుంబానికి రూ. 3లక్షల సహాయాన్ని అందజేయాలని సూచించారు.



# తక్షణమే స్పందించి బాధితురాలికి బంగారు బ్రేస్‌లెట్ అప్పగించిన మల్దకల్ పోలీసులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రభాత ఉదయం)**

మల్దకల్ ఎం.పి.డి.ఓ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న హుమేరా బేగం గురువారం ఉదయం మల్దకల్ బస్ స్టాండ్ వద్ద బస్సు దిగి కార్యాలయానికి నడుచుకుంటూ వెళ్తుండగా, ఆమె చేతికి ఉన్న సుమారు 1.8 తులాల బంగారు బ్రేస్‌లెట్ ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయింది. బ్రేస్‌లెట్ పోయినట్లు గమనించిన బాధితురాలు మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే మల్దకల్ ఎస్ఐ శ్రీహరి ఆధ్వర్యంలో మల్దకల్‌లో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీని నిశితంగా పరిశీలించారు. పేద్దొడ్డి గ్రామానికి చెందిన ఒక మహిళ రోడ్డుపై పడి ఉన్న ఆ బంగారు బ్రేస్‌లెట్‌ను తీసుకున్నట్లు సీసీటీవీ ఆధారంగా గుర్తించారు. వెంటనే హెడ్ కానిస్టేబుల్ గోపాల్ నాయక్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఇస్మాయిల్, సురేష్‌లు రంగంలోకి దిగి సదరు మహిళను గుర్తించి, ఆమె వద్ద ఉన్న బ్రేస్‌లెట్‌ను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో సరైన ధృవీకరణ పత్రాలను పరిశీలించి, బాధితురాలు హుమేరా బేగానికి 1.8 తులాల బంగారు బ్రేస్‌లెట్‌ను అప్పగించారు. ఫిర్యాదు చేసిన కొద్ది సేపటికే స్పందించి, సొత్తును రికవరీ చేసిన పోలీస్ సిబ్బందిని స్థానికులు అభినందించారు.

# టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో మహిళా శక్తి క్యాంటీన్

**పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి**

**హైదరాబాద్,జూన్ 18(ప్రభాత ఉదయం)**

మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉద్యోగుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన 'మహిళా శక్తి క్యాంటీన్'ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం సందర్శించి, పరిశీలించారు. క్యాంటీన్ ఏర్పాటుకు అయిన మొత్తం ఖర్చు, అక్కడ ఉద్యోగులకు కల్పించిన వివిధ రకాల వసతులు, మౌలిక సౌకర్యాల గురించి ఆ సంస్థ సీఎండీ జితేష్ వి పాటిల్‌ను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక స్వావలంబన, ఉద్యోగులకు పరిశుభ్రమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్లను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. క్యాంటీన్ నిర్వాహకులతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి.. ఉద్యోగులకు, సందర్శకులకు ఎల్లప్పుడూ సరసమైన ధరలకే నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలను అందించాలని సూచించారు.

# గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు







**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18( ప్రభాత ఉదయం)**

గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ ను ఈ రోజు జిల్లా ఎస్పీ టి . శ్రీనివాస రావు ఆకస్మికశీగా తనిఖీ చేశారు. గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పరిసరాలను, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్ ను పరిశీలించారు. స్టేషన్‌లోని రిసెప్షన్, రికార్డులు, టెక్ టీమ్, బీట్ బుక్స్, జనరల్ డైరీ, సీసీటీఎన్ఎస్ పనితీరును పరిశీలించి, పెండింగ్ లేకుండా ఆన్‌లైన్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారు అని ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బీట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైటర్స్ , జజుచీూ రైటర్స్ ఆన్లైన్ వర్క్ పెండింగ్ లేకుండా, ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24ఇ7 గస్తీ నిర్వహించాలని పేర్కొన్నారు. సిబ్బందికి కేటాయించిన కాలనీల పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ వై.మోగిలయ్య, గద్వాల్ సి ఐ టంగుటూరి శ్రీను, పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సైలు కె.కళ్యాణ్, జహంగీర్, ఎన్. కుమార్, వెంకటేశ్వర రెడ్డి మరియు సిబ్బంది, ట్రాఫిక్ ఆర్.ఎస్సై. బాలచంద్రుడు పాల్గొన్నారు.

# మెరుస్తున్న హైటెక్ సిటీ.. మురుకుతున్న వంటశాలలు!

### పైన పటారం.. లోన లోటారం: ఐటి కారిడార్‌లో తింటే ఆసుపత్రికే!

### రంగంలోకి దిగిన ఫుడ్ సేఫ్టీ అధికారులు.. 'నవాబ్స్', 'బహార్ కేఫ్'లకు షాక్!

**శేరిలింగంపల్లి : జూన్ 18, (ప్రభాత ఉదయం)**

మెరిసేదంతా బంగారం కాదు.. రంగురంగుల లైట్ల మధ్య కళ్ళకు కనువిందుగా కనిపించే బిర్యానీలన్నీ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు! అంతర్జాతీయ స్థాయి కంపెనీలు, లక్షల జీతాలు తీసుకునే ఐటి ఉద్యోగులతో కళకళలాడే హైటెక్ సిటీ, గచ్చిబౌలి నుంచి గల్లీల వరకు నేడు ఫుడ్ అంతా కలుషితమైపోయింది. ఐటి ఉద్యోగులు, సాధారణ ప్రజలు ఈ హోటళ్లలో తిని రకరకాల రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ ఘోర పరిస్థితులపై వచ్చిన ఫిర్యాదులతో కదిలిన ఫుడ్ సేఫ్టీ అధికారులు గత వారం రోజులుగా ఐటి కారిడార్‌లో సుడిగాలి దాడులు నిర్వహిస్తూ, హోటల్ యజమానుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు.

ఈ తనిఖీల్లో వెలుగుచూసిన అపరిశుభ్రత, నాణ్యత లేని వంటలు, వాడేసిన మురికి నూనెలు, ఎలుకలు, పురుగుల సంచారం చూసి అధికారులే ముక్కున వేలేసుకున్నారు. తాజాగా అంజయ్య నగర్‌లోని

నవాబ్స్ రెస్టారెంట్, మియాపూర్ మాదీనగూడలోని బహార్ కేఫ్ లలో జరిగిన దాడుల దారుణ దృశ్యాలు భయట పడ్డాయి.

అంజయ్య నగర్ లోని నవాబ్స్ రెస్టారెంట్ పేరు నవాబు.. వంటకాలు అవాబు! అంజయ్య నగర్‌లోని పేరున్న నవాబ్స్ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ బృందాలు తనిఖీలు చేయగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. నవాబుల




గచ్చిబౌలి మియాపూర్ లోని పాడైపోయిన చికెన్ మాంసం సరిత వస్తువులు..

లాగా తిందామని వచ్చే కస్టమర్లకు ఇక్కడ నరకం చూపిస్తున్నారు. కుళ్లిన మాంసం దుర్వాసన కొట్టే ఫ్రీజర్లు, చికెన్, మటన్, నూడుల్స్, రైస్ వంటి పాత ఆహార పదార్థాలను రోజుల తరబడి ఫ్రీజర్లలో నిల్వ ఉంచి కస్టమర్లకు వడ్డిస్తున్నారు. ఫ్రీజర్ తెరిస్తే చాలు రక్తపు అవశేషాలు, భరించలేని దుర్వాసన వస్తోంది.

కత్తులపై రక్తం.. కాళ్ల కింద బురద:

ఆహార ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న ఉపరితలాలపై మాంసం కోస్తున్నారు. వంటగది నేలంతా జారుడుగా, నీరు నిల్వ ఉండి ఈగలతో నిండిపోయింది. పాత్రలు కడగడానికి కనీసం వేడి నీటి సదుపాయం కూడా లేదు.

నిల్వ ఉంచిన ఆహార పదార్థాల ప్రాంతాల్లో పురుగులు స్వేచ్ఛగా విహరిస్తున్నాయి. ఫ్రోజన్ రొయ్యలు, ఇతర ప్యాకెట్లపై కనీసం తయారీ తేదీ, లేబులింగ్ కూడా లేదు. సిబ్బందికి ఫిట్‌నెస్ లేదు వంట చేసే మాస్టర్లకు, సర్వ్ చేసే సిబ్బందికి ఎలాంటి వైద్య పరీక్షల రికార్డులు లేవు. వీరికి ఏ జబ్బులు ఉన్నాయో, అవి కస్టమర్లకు ఎలా పాకుతాయో తెలియని పరిస్థితి. హైజీన్ అంచనాలో 196 మార్కులకు గాను కేవలం 140 మార్కులు (71 శాతం) రావడంతో అధికారులు ఈ రెస్టారెంట్‌కు ఇంప్రూవ్‌మెంట్ నోటీస్ జారీ చేసి, తక్షణమే లోపాలు సరిదిద్దాలని హెచ్చరించారు. మియాపూర్ మాదీనగూడలోని 'బహార్ కేఫ్' పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇక్కడ పరిశుభ్రత అనేది అస్సలు మచ్చుకైనా కనిపించలేదు. వంటగదిలోనే తెరిచి ఉన్న డ్రైనేజీలు, కుళ్ళిపోతున్న ఆహార వ్యర్థాల నిల్వలు దర్శనమిచ్చాయి. ఆర్‌ఓ డిస్పెన్ వద్ద నీరు నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారింది. వంటకు ఉపయోగించే నీటికి ఎలాంటి నాణ్యత పరీక్షలు లేవు. పాడైపోయిన తుప్పు పట్టిన కటింగ్ బోర్డులను వాడుతూ ఆహారాన్ని విషపూరితం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. హైజీన్ రేటింగ్‌లో ఈ హోటల్‌కు 96 మార్కులకు గాను కేవలం 38 మార్కులు (40 శాతం) మాత్రమే వచ్చాయి. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు బహార్ కేఫ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. అంతేకాకుండా పూర్తిస్థాయి శుభ్రత చర్యలు చేపట్టే వరకు కిచెన్ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని (సీజ్) ఆదేశించారు.

**నగరవాసులారా జాగ్రత్త..!**

రంగులు, లైట్లు, ఏసీల భ్రమల్లో పడి రోగాలను కొని తెచ్చుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఐటి కారిడార్‌లోని హోటళ్లపై ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే ఎంతటి పెద్ద హోటలైనా మూసివేయిస్తామని ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పష్టం చేశారు.




# న్యాయం కోసం వాటర్ ట్యాంక్ ఎక్కి బాధితుడి ఆత్మహత్యాయత్నం..

### గద్వాల సీఐ హామీతో సుఖాంతం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 18(ప్రభాత ఉదయం)**

తన భార్యతో అక్రమ సంబంధం కొనసాసగిస్తున్న ఒక ఏఅర్ హెడ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఓ వ్యక్తి గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న వాటర్ ట్యాంక్ పైకి పెట్రోల్ బాటిల్‌తో ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం గురువారం జిల్లా కేంద్రంలో కలకలం రేపింది. తన భార్యతో అక్రమ సంబంధం కొనసాసగిస్తున్న ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బాధితుడు డిమాండ్ చేశాడు. న్యాయం చేస్తామని గద్వాల సీఐ హామీ ఇవ్వడంతో బాధితుడు వాటర్ ట్యాంక్ దిగ్గడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.బాధితుడు నరేష్ చారి కథనం ప్రకారం... తన భార్య, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ తో అక్రమ సంబంధం కొనసాగిస్తోందని, దీనివల్ల తన కుటుంబ జీవితం పూర్తిగా నాశనమైందని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ అక్రమ సంబంధం వ్యవహారంపై గతంలో తాను గద్వాల పట్టణ పోలీసులకు అనేకసార్లు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని నరేష్ చారి ఆరోపించాడు. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడం, అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై, విసిగిపోయి ఈ ప్రాణాంతక నిర్ణయం తీసుకున్నట్లు బాధితుడు వెల్లడించాడు.విషయం తెలుసుకున్న గద్వాల సీఐ టి. శ్రీను తక్షణమే సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వాటర్ ట్యాంక్ పైనున్న నరేష్ చారితో ఆయన ఫోన్ ద్వారా మాట్లాడి, కౌన్సిలింగ్ ఇచ్చారు. బాధితుడికి ఖచ్చితంగా న్యాయం చేస్తామని, బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని గట్టి హామీ ఇచ్చారు. గద్వాల సీఐ ఇచ్చిన నమ్మకమైన భరోసాతో శాంతించిన నరేష్ చారి ఎట్టకేలకు వాటర్ ట్యాంక్ కిందికి దిగివచ్చాడు. దీంతో గంటల తరబడి సాగిన ఉత్కంఠకు తెరపడటంతో పోలీసులు, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.



సైబరాబాద్ కమీషనరేట్ నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశం పాల్గొన అధికారులు..

# వానొచ్చినా... వణుకులేదు!

### సమన్వయంతో ముందడుగు.. సామూహిక ప్రయాణమే మనకు రక్షణ!

### వర్షపు ముప్పుకు చెక్ పెట్టేందుకు అధికారుల వ్యూహం.. ప్రజా సహకారమే రక్షణ కవచం!

**శేరిలింగంపల్లి : జూన్ 18, (ప్రభాత ఉదయం)**

వర్షాకాలం వచ్చేస్తోంది.. చినుకు పడితే చాలు నగర ప్రజలు చిక్కుల్లో పడకుండా చూసేందుకు అధికార యంత్రాంగం నడుం బిగించింది. ప్రయాణికులకు ఇబ్బందులు లేని సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా సరికొత్త వ్యూహాలను అధికారులు రచిస్తున్నారు. సమర్థవంతమైన కార్యాచరణ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వేదికగా హెచ్‌ఎండీఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ భేటీలో సైబరాబాద్ సీపీ ఎం. రమేశ్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజన లతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నగరంలోని చిన్న, పెద్ద వాటర్ లాగింగ్ (నీరు నిలిచే) పాయింట్లను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా తక్షణ ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఫ్రీ కోసం డ్రోన్ల నిఘా..

క్విక్ రెస్పాన్స్ రోడ్లపై వాహనాలు నిలిచిపోతే ట్రాఫిక్ స్తంభించకుండా ఉండేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించుతున్నారు. అత్యాధునిక డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ పరిస్థితులను పర్యవేక్షిస్తూ ఎక్కడికక్కడ సమస్యలను తక్షణమే పరిష్కరించనున్నట్లు చెప్పారు. ప్రజలకు సుఖ వంతంగా ప్రయాణించే విధంగా చూడల్సిన బాధ్యత మన వంతు బాధ్యత అన్నారు. రోడ్డుపై కార్ల రద్దీ తగ్గితే.. వర్షంలో ట్రాఫిక్ కష్టాలు సగం తీరినట్లేని అభిప్రాయ పడ్డారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం కేవలం అధికారుల వల్లే సాధ్యం కాదు, ఇందులో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. ఈ సందర్భంగా అధికారులు కొన్ని కీలక సూచనలు చేశారు.

**సామూహిక ప్రయాణమే మేలు**

విద్యాసంస్థలు, ఐటీ, కార్పొరేట్ కంపెనీలు పరిశ్రమలు తమ సిబ్బంది కోసం స్కూల్ బస్సులు, సామూహిక రవాణా సదుపాయాలను గరిష్టంగా వినియోగించాలని చెప్పారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత వాహనాలలో ఒంటరిగా ప్రయాణించడం తగ్గించి ఆర్టీసీ బస్సులు, మెట్రో వంటి ప్రజా రవాణాను ఆశ్రయిస్తే రోడ్లపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. వర్షం పడే సమయంలో మరింత సంయమనంతో వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ద్వారా మన ప్రయాణాన్ని మనమే సురక్షితం చేసుకోవచ్చని ఉద్యోగులకు వివరించారు. పోలీస్, సీఎంసీ, హైడ్రా ట్రాఫిక్ విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ వర్షపు సవాళ్లను ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధమయ్యాయి. ప్రభుత్వ ప్రయత్నాలకు తోడుగా, నగర పౌరులుగా మనం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సురక్షితమైన హైదరాబాద్ నిర్మాణంలో భాగస్వాములవుదామని పిలుపు నిచ్చారు.

# నీట్ ఎగ్జామ్ విద్యార్థులకు ఉచిత ప్రయాణం

### రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,జూన్18 (ప్రభాత ఉదయం)**

నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు . జూన్ 21న జరగనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ప్రయాణం అందిస్తున్నట్లు ప్రకటించారు . పరీక్షా రాసే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది నీట్ పరీక్ష కోసం.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కీలక మార్పులను ప్రకటించింది. ఎగ్జామ్ ను మరింత పారదర్శకంగా, సురక్షితంగా, విద్యార్థులకు అనుకూలంగా మార్చేందుకు ఎన్టీఏ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. గతంలో ఉన్న నిబంధనలను సవరిస్తూ ఈసారి ఎగ్జామ్ టైంను 195 నిమిషాలకు పెంచారు. ఎగ్జామ్ మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు జరగనుంది.



# విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడటం విద్యార్థి నాయకులుగా మా బాధ్యత

### బిఆర్‌ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్

**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

బిఆర్‌ఎస్ (వి) ఆధ్వర్యంలో ఎలాంటి ధర్నా, ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వనప్పటికి పోలీసులు కూకట్ పల్లి బిఆర్‌ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ ని అక్రమంగా గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ (వి) ఎలాంటి ధర్నాలు లేదా ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వనప్పటికీ, ముందస్తు జాగ్రత్తల పేరుతో పోలీసులు ఈ చర్యకు పాల్పడటాన్ని ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష విద్యార్థి సంఘాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడటం విద్యార్థి నాయకులుగా మా బాధ్యత అని ప్రకటించారు.




# హనుమాన్ చాలీసా పోటీలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శాస్త్ర మహీ అవార్డు

### చిన్నారి శాస్త్ర మహీ ప్రతిభకు శ్రీరంగం ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహకార చేయూత.. శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం

**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

నేటి సమాజంలో పాశ్చాత్య దేశాల సంప్రదాయాల వైపు చూస్తున్న వేళ, చిన్నారులకు ఆధ్యాత్మికతవైపు అడుగులు వేసేలా ప్రయత్నం చేస్తున్న జంగాల రాజేష్ నవ్య దంపతుల కుమార్తె శాస్త్ర మహీ చిన్న వయసు నుండే భక్తి మార్గంలోకి వెళుతున్నచిన్నారికి అందరూ అభినందనలు తెలుపుతున్నారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను కనబరిచిన నాలుగేళ్ల బాలిక అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఇటీవల ఆన్లైన్లో హనుమాన్ చాలీసా పోటీ పెట్టగా హనుమంతుడిపై అపార భక్తిని చాటుతూ కేవలం నాలుగు నిమిషాలలోనే చాలీసాను ఎలాంటి తడబాటు లేకుండా పూర్తి హనుమాన్ చాలీసాను అనర్గళంగా పారాయణం చేసి ప్రశంసలు అందుకుంది. వివిధ రంగాలలో చదువులో, ఆటల్లో, నాట్యంలో ప్రావిణ్యం పొందిన చిన్నారి శాస్త్ర మహీ ప్రతిభకు శ్రీరంగం ఫౌండేషన్ ద్వారా ప్రోత్సాహకార చేయూత నగదు రూపంలో మాదాపూర్ లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ సందర్బంగా ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ చదువుతో పాటు పిల్లలలోని సహజ ప్రతిభను వెలికితీయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించాలని అన్నారు. కష్టపడితే ఏదైనా సాధ్యమని, విజయానికి పట్టుదలే పునాది అని, పిల్లలు సమాజంలో ఎంత ఎదిగితే అంత తల్లితండ్రులు సంతోషిస్తారని పిల్లలు కూడా సమాజంలో గౌరవం పొందుతారని అన్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని చిన్నారి శాస్త్ర మహీని స్వయంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ నగర్‌లో డ్రైనేజీ నీరు పొంగిపొర్లడంతో ఇబ్బందులు పడుతున్న స్థానిక కాలనీవాసులు

### సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీ చాలీస్ మకాన్ రోడ్డులో డ్రైనేజ్ సమస్య ఏర్పడి కొన్ని మ్యాన్ హోల్స్ నుండి డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన వెంకటేష్ గౌడ్ ఆయా కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడి డ్రైనేజ్ నీరు రోడ్డు మీద పొంగుతున్న సమస్యను వెంటనే డ్రైనేజ్ లైన్స్ శుభ్రం చేసి తాత్కాలికంగా పరిష్కరించాలని కోరారు. చాలీస్ మకాన్ డ్రైనేజ్ శాశ్వత పరిష్కారంగా ఇంతకుముందే నూతన డ్రైనేజ్ లైన్ నిర్మాణం కొరకు అర్జీ పెట్టడం జరిగిందని, విషయాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి నూతన డ్రైనేజ్ లైన్ ను మంజూరు చేయించి, త్వరలో పనులు ప్రారంభిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి హెచ్.భాస్కర్, యాదగిరి, ఖలీమ్, మహేష్, యాస్మిన్, శివ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు చట్టపరమైన హక్కులు రిజర్వేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులు

### బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రభాత ఉదయం)**




కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ గాంధీబొమ్మ కమ్యూనిటీ హాల్‌లో జి ఎల్ ఆర్ ఏ సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల హక్కులు, చట్టాలు, వారి అధికారాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులని, వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు, చట్టపరమైన హక్కులు, రిజర్వేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దివ్యాంగుల అభివృద్ధి, సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే దివ్యాంగులు విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని, తమ హక్కుల పరిరక్షణ కోసం చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పట్ల సానుభూతితో కాకుండా గౌరవభావంతో వ్యవహరించాలని, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ స్థానిక నాయకులు మొహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృష్ణమూర్తి, వెంకటేష్ గౌడ్, నర్రా దేవేందర్ రెడ్డి రంగంపేట శ్రీనివాస్ ముదిరాజ్, ప్రేమ్ కుమార్, చింతల జ్యోతి, సందీప్ సోషల్ వర్కర్ మెఘులత ఎన్ పి ఆర్ డి సంస్థ అధ్యక్షులు వెంకట్, సంస్థ ప్రతినిధులు, తోపాటు జీపీ సబితా రాణి, కో ఆర్డినేటర్ ఆర్. సతీష్, అసిస్టెంట్ ఉమా, మల్లేష్, కమ్యూనిటీ వాలంటీర్లు, దివ్యాంగుల సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను రవీందర్ రెడ్డి అభినందించారు.